మినీ కథ

# నా వెల్టీ

'అభిమన్యు'

రామారావు, అప్పారావు సుబ్బారావు ముగ్గురూ ఇంటర్వ్యూ బోర్డు సభ్యులు. ఆ కంపెనీలో ముగ్గురూ మూడు సెక్షన్‌లకు హెడ్స్. ప్యూన్ పోస్టు ఒకటి ఖాళీగా వుంటే పదిమందిని పంపమన్నారు ఎంప్లాయిమెంట్ ఆఫీసు వాళ్ళను. ఇంటర్వ్యూ నిన్ననే అయిపోయింది రామబాణానికి తిరుగులేదన్నట్లు ఒకే ఒక్క ప్రశ్నతో అభ్యర్థుల్ని పడగొట్టాలని మేనేజ్‌మెంట్ ఆదేశమిచ్చింది ఇంటర్వ్యూ సభ్యులకు ముగ్గురు రావులు బుర్రలను ఏకంచేసి పదిమందికి పది ప్రశ్నలు తయారుచేశారు. ఇంటర్వ్యూ ఐపోయిన మర్రోజు సాయంత్రం ఫైనలైజ్ చెయ్యటానికి ముగ్గురురావులూ ఒక ప్రత్యేకమైన గదిలో సమావేశమైనారు. వాళ్ళ సంభాషణ ఇలా సాగింది.

రామారావు : మన మొదటి ప్రశ్నఏమిటి అప్పారావుగారూ?

అప్పారావు ; (ఫైలు తెరిచి) డా॥సర్వేపల్లి రాధాకృష్ణ ఏ వూళ్ళో పుట్టెను?

సుబ్బారావు : గురుడు కళ్ళు తేలేశాడు.

అప్పారావు : మన రెండో ప్రశ్న. బంగాళాఖాతం ఎన్ని మైళ్ళ పొడవుంది?

రామారావు : పాపం, కుర్రాడు జుట్టు పీక్కోలేక నానాయాతన పడ్డాడనుకోండి.

సుబ్బారావు : మూడో ప్రశ్న! అప్పారావు గారూ.

అప్పారావు : శివాజీ ఎన్ని యుద్ధములు చేసెను?

రామారావు : కాండిడేట్ నాలుక తడారిపోయిందంటే నమ్మండి. ఆ నాలుగో ప్రశ్న?

అప్పారావు : వాల్మీకి ఏ పుట్టలో పుట్టెను?

సుబ్బారావు : మనకుమాత్రం తెలుసేమిటండీ. నన్నడిగితే మనం అడిగిన ప్రశ్నల్లో ఒకదానికి తప్ప మనకు సమాధానాలు తెలీవు.

రామారావు : అందుకోసమేగా మనల్ని








నియమించింది మేనేజ్‌మెంట్. నెక్స్ట్ క్వొశ్చన్ చెప్పండి!

అప్పారావు : మంగళంపల్లి బాలమురళీకృష్ణగారి తండ్రిగారెవరు?

సుబ్బారావు : మహా మనకు తెలిసినట్టు.

అప్పారావు : ఇక ఆరో ప్రశ్న - మన తెలుగు నాటక రంగస్థలముపై శ్రీకృష్ణపాత్రను ఎందరు ధరించుచున్నారు?

రామారావు : ఎంత తెలివిగా అడిగామండీ.

సుబ్బారావు : కాదామరి! కాండిడేట్‌కు బి.పి. రావటమేగా మన ఆశయం.

అప్పారావుగారూ, ఏడోది విన్నవించండి.

అప్పారావు : "బాపు" అని ప్రసిద్ధ చిత్రకారులున్నారే, వారి వయస్సెంత?

సుబ్బారావు ; ఆయనే మరచిపోయుంటాడు. ఏం ప్రశ్న వేశామండీ?

రామారావు : అదేవిటండీ - మనలక్ష్యం అభ్యర్థిని పడగొట్టటమేగా.

అప్పారావు: మనంకూడ పడిపోతున్నాం కదా.

సుబ్బారావు : మన కెందుకండీ ఈ వాదన. ఎనిమిది, తొమ్మిది ఒక

సారి చదివేయండి అప్పారావుగారూ

అప్పారావు : కూచిపూడి నాట్యానికి, భరతనాట్యానికీ తేడాఏమిటి? ఇది ఎనిమిదవ ప్రశ్న. శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామి హుండీలో ఎన్ని సార్లు బంగారం వేయబడింది? ఇదండీ తొమ్మిదో ప్రశ్న

రామారావు : చాలాచాలా అన్యాయమైన, ప్రశ్నలు తయారుచేశాం సుబ్బారావు గారూ

సుబ్బారావు : ఎందుకండీ అసందర్భ పశ్చాత్తాపం. పదిమందిని పడగొట్ట మని మేనేజ్‌మెంట్ ఆదేశించింది. యూనియన్ వాళ్ళనుకూడ తృప్తి పరచాలికదా! ఇంటర్వ్యూ కందరూ మహాచవటలొచ్చారూ అని సమర్థిం కుని, వాళ్ళ కాళ్ళు పట్టుకున్న వాడి నెవరినో ఆ పోస్టులో వేసేసు కుంటారు ఇంతేసంగతులు

అప్పారావు : పోనీ మనం ఒకర్ని సెలక్టుచేసి, రికమెండ్ చేద్దాం!

సుబ్బారావు : ఏ మొహం పెట్టుకుని—

రామారావు : అన్నట్టు పదో ప్రశ్నకు ఆ కుర్రాడెవరో తెలివిగానే జవాబు చెప్పినట్లున్నాడు. ధైర్యంచేసిఅతణ్ణి సెలక్టు చేస్తే?

సుబ్బారావు: అప్పారావుగారూ ఆ పదో ప్రశ్న - దాని సమాధానం విని పించండి

అప్పారావు : శ్రీశ్రీ ఎవరు? ఇదీ ప్రశ్న ఆ కుర్రాడిజవాబు:"మా మేనమామ"

రామారావు : ఆయన కవిగదండీ

అప్పారావు : మహాకవండీ బాబూ

సుబ్బారావు ; విప్లవకవి మహానుభావు

రామారావు ; మొత్తానికి కవేకదా! మరా కుర్రాడు మేనమావన్నాడే?

సుబ్బారావు : అదే కరెక్టయిన సమా ధానమండీ. కాదూ అని ప్రూవ్ చెయ్యాలికదా. ఐనా ఎవర్ని పడితే వాళ్ళను మేనమావ అని చెప్పుకుంటా డేమిటి ?

అప్పారావు : నాకు అలానే అనిపిస్తుం దండీ

రామారావు : అనిపించట మేమిటండీ. ముమ్మాటికీ కరెక్టే. లాజిక్‌గా ఆలో చించినా మనకు మన భార్య తప్ప మిగతా స్త్రీలందరూ సోదరీమణులే ఆ లెక్కన ఆ అబ్బాయి సమయ స్ఫూర్తి అద్భుతం. ఐ.ఎ.ఎస్ కు పోవల్సినవాడు.

సుబ్బారావు : రాసెయ్యండి. సంతకాలు చేస్తాం

అప్పారావు : ఇదిగోండి ఫైలు

రామారావు : థ్యాంక్స్ ఫరువర్ కోపరేషన్

అ. సు : ఆ హ హా!

❋



సీరియ




నాలుగు రోజులూ నాలుగు క్షణాల్లా గడిపి రాజేంద్ర వెళ్ళిపోయాడు. ఆ రోజు అరుణ లేస్తూనే ఎలాగో ఉంది. తల్లి అడిగితే ఏమీలేదండి.